| యోహాను సువార్త 3వ అధ్యాయము | | John Chapter 3 |
|---|---|---|
| యూదుల అధికారియైన నీకొదేమను పరిసయ్యుడొకడుండెను. | 1 | There was a man of the Pharisees, named Nicodemus, a ruler of the Jews: |
| అతడు రాత్రియందు ఆయనయొద్దకు వచ్చి – “బోధకుడా, నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచకక్రియలను ఎవడును చేయలేడు” అని ఆయనతో చెప్పెను. | 2 | The same came to Jesus by night, and said unto him, Rabbi, we know that thou art a teacher come from God: for no man can do these miracles that thou doest, except God be with him. |
| అందుకు యేసు అతనితో – “ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను” అనెను. | 3 | Jesus answered and said unto him, ***Verily, verily, I say unto thee, Except a man be born again, he cannot see the kingdom of God.*** |
| అందుకు నీకొదేము – “ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవ మారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా?” అని ఆయనను అడుగగా, | 4 | Nicodemus saith unto him, How can a man be born when he is old? can he enter the second time into his mother's womb, and be born? |
| యేసు– “ఒకడు నీటి మూలముగాను ఆత్మ మూలముగా జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. | 5 | Jesus answered, ***Verily, verily, I say unto thee, Except a man be born of water and of the Spirit, he cannot enter into the kingdom of God.*** |
| శరీరమూలముగా జన్మించినది శరీరమును, ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది. | 6 | ***That which is born of the flesh is flesh; and that which is born of the Spirit is spirit.*** |
| మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు. | 7 | ***Marvel not that I said unto thee, Ye must be born again.*** |
| గాలి తన కిష్టమైన చోటను విసరును నీవు దాని శబ్దము విందువే గాని అది ఎక్కడ నుండి వచ్చునో, ఎక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మమూలముగా జన్మించిన ప్రతివాడును అలాగే యున్నాడు” అని ప్రత్యుత్తరమిచ్చెను | 8 | ***The wind bloweth where it listeth, and thou hearest the sound thereof, but canst not tell whence it cometh, and whither it goeth: so is every one that is born of the Spirit.*** **1st Cor 12:11, Heb 2:4** |
| అందుకు నీకొదేము – “ఈ సంగతులేలాగు సాధ్యములు” అని ఆయనను అడుగగా, | 9 | Nicodemus answered and said unto him, How can these things be? |
| యేసు అతనితో –“నీవు ఇశ్రాయేలుకు బోధకుడవై యుండి వీటిని ఎరుగవా? | 10 | **Jesus answered and said unto him, *Art thou a master of Israel, and knowest not these things?*** |
| మేము ఎరిగిన సంగతియే చెప్పుచున్నాము, చూచిన దానికే సాక్ష్యమిచ్చుచున్నాము, మా సాక్ష్యము మీరంగీకరింపరని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. | 11 | ***Verily, verily, I say unto thee, We speak that we do know, and testify that we have seen; and ye receive not our witness.*** |
| భూసంబంధమైన సంగతులు నేను మీతో చెప్పితే మీరు నమ్మకున్నప్పుడు పరలోక సంబంధమైనవి మీతో చెప్పిన యెడల ఏలాగు నమ్ముదురు? | 12 | ***If I have told you earthly things, and ye believe not, how shall ye believe, if I tell you of heavenly things?*** |
| మరియు పరలోకము నుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడునులేడు. | 13 | ***And no man hath ascended up to heaven, but he that came down from heaven, even the Son of man which is in heaven.*** |
| అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, | 14 | ***And as Moses lifted up the serpent in the wilderness, even so must the Son of man be lifted up:*** |
| అలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడవలెను.” | 15 | ***That whosoever believeth in him should not perish, but have eternal life.*** |
| “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. | 16 | ***For God so loved the world, that he gave his only begotten Son, that whosoever believeth in him should not perish, but have everlasting life.*** **Gen 22:2** |
| లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు | 17 | ***For God sent not his Son into the world to condemn the world; but that the world through him might be saved.*** |

| | | |
|---|---|---|
| తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. | | |
| ఆయనయందు విశ్వాసముంచు వానికి తీర్పుతీర్చ బడదు విశ్వసింపని వాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునుపే తీర్పు తీర్చబడెను. | 18 | ***He that believeth on him is not condemned: but he that believeth not is condemned already, because he hath not believed in the name of the only begotten Son of God.*** |
| ఆ తీర్పు ఇదే వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. | 19 | ***And this is the condemnation,that light is come into the world, and men loved darkness rather than light, because their deeds were evil.*** |
| దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకు రాడు. | 20 | ***For every one that doeth evil hateth the light, neither cometh to the light, lest his deeds should be reproved.*** |
| సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యక్షపరచ బడునట్లు వెలుగు నొద్దకు వచ్చును” అనెను. | 21 | ***But he that doeth truth cometh to the light, that his deeds may be made manifest, that they are wrought in God.*** |
| అటుతరువాత యేసు తన శిష్యులలో కూడ యూదయ దేశమునకు వచ్చి అక్కడ వారితో కాలము గడుపుచు బాప్తిస్మమిచ్చుచు ఉండెను. | 22 | After these things came Jesus and his disciples into the land of Judaea; and there he tarried with them, and baptized. |
| సలీము దగ్గర నున్న ఐనోనను స్థలమున నీళ్లు విస్తారముగా ఉండెను గనుక యోహాను కూడ అక్కడ బాప్తిస్మమిచ్చుచు ఉండెను జనులు వచ్చి బాప్తిస్మము | 23 | And John also was **baptizing** in Aenon near to **Salim**, because there was much water there: and they came, and were baptized. Matt 3:6, John 1:25, Acts 1:5, 10:37, 19:4 |
| పొందిరి. యోహాను ఇంకను చెరసాలలో వేయబడియుండలేదు. | 24 | For John was not yet cast into prison. |
| శుద్ధీకరణాచారమును గూర్చి యోహాను శిష్యులకు ఒక యూదునితో వివాదము పుట్టెను, | 25 | Then there arose a question between some of John's disciples and the Jews about purifying. |
| గనుక వారు యోహాను నొద్దకు వచ్చి - “బోధకుడా, ఎవడు యొర్దానుకు అవతల నీతో కూడ ఉండెనో, నీవెవనిగూర్చి సాక్ష్యమిచ్చితివో, ఇదిగో, ఆయన బాప్తిస్మ మిచ్చుచున్నాడు. అందరు ఆయన యొద్దకు వచ్చుచున్నారు” అని అతనితో చెప్పిరి. | 26 | And they came unto John, and said unto him, Rabbi, he that was with thee beyond Jordan, to whom thou barest witness, behold, the same baptizeth, and all men come to him. |
| అందుకు యోహాను –“తనకు పరలోకమునుండి అనుగ్రహింప బడితేనేగాని ఎవడును ఏమియు పొందనేరడు. | 27 | John answered and said, A man can **receive** nothing, except it be given him from heaven. 1st Cor 4:7, 1st Peter 4:10 |
| నేను క్రీస్తును కాననియు, ఆయనకంటె ముందుగా పంపబడినవాడనే అనియు చెప్పినట్టు మీరే నాకు సాక్షులు. | 28 | Ye yourselves bear me witness, that I said, I am not the Christ, but that I am sent before him. |
| పెండ్లికుమార్తె గలవాడు పెండ్లికుమారుడు, అయితే నిలువబడి పెండ్లికుమారుని స్వరము వినెడి స్నేహితుడు ఆ పెండ్లి కుమారుని స్వరము విని మిక్కిలి సంతోషించును ఈ నా సంతోషము పరిపూర్ణమై యున్నది. | 29 | He that hath the bride is the bridegroom: but the **friend** of the bridegroom, which standeth and heareth him, rejoiceth greatly because of the bridegroom's voice: this my joy therefore is fulfilled. Matt 9:15 |
| ఆయన హెచ్చవలసియున్నది, నేను తగ్గవలసియున్నది. | 30 | He must increase, but I must decrease. |
| పై నుండి వచ్చువాడు అందరికి పైనున్నవాడు భూమి నుండి వచ్చువాడు భూసంబంధియై భూసంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును పరలోకమునుండి వచ్చువాడు | 31 | He that cometh from above is above all: he that is of the earth is earthly, and speaketh of the earth: he that cometh from heaven is above all. |
| అందరికి పైగానుండి తాను కన్నవాటిని గూర్చియు, విన్నవాటిని గూర్చియు సాక్ష్యమిచ్చును ఆయన సాక్ష్యము ఎవడును అంగీకరింపడు. | 32 | And what he hath seen and heard, that he testifieth; and no man receiveth his testimony. |
| ఆయన సాక్ష్యము అంగీకరించినవాడు దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసి యున్నాడు. | 33 | He that hath received his testimony hath set to his seal that God is true. |
| ఏలయనగా దేవుడు తాను పంపిన వానికి కొలతలేకుండ ఆత్మ ననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును. | 34 | For he whom God hath sent speaketh the words of God: for God giveth not the Spirit by measure unto him. |
| తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించి | 35 | The Father loveth the Son, and hath given **all** things into his hand. Matt 11:27, 28:18, Luke 10:22, John 17:2, 1st Cor 15:27. |
| యున్నాడు. కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును” అని వారితో చెప్పెను.. | 36 | He that believeth on the Son hath everlasting life: and he that believeth not the Son shall not see life; but the wrath of God abideth on him. |